ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
మంగళవారం 3, ఏప్రిల్ 2018

# టిసిఎస్ బెస్ట్‌గా జెఎన్‌టియుకె విద్యార్థుల ప్రాజెక్ట్

**కాకినాడ సిటీ, ప్రభన్యూస్ :** సృజనాత్మకతకు, సాంఘికాభివృద్ధిని పెంపొందించేందుకు టిసిఎస్ సంస్థ వివిధ కళాశాలలతో ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో టిసిఎస్ సంస్థ వివిధ కళాశాలలకు ప్రాజెక్ట్‌లను కేటాయించగా 2016-17 బ్యాచ్‌కు సంబంధించి జెఎన్‌టియుకె యుసిఇకె సిఎస్‌ఈ విభాగం విద్యార్థులు చేపట్టిన అనాలిసిస్ ఆఫ్ లాగ్ డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా అంశం ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్‌ను దిగ్విజయంగా నిర్వహించిన విద్యార్థులు గుత్తా విజయకుమార్, రొంగల వెంకట సూర్య వివేక్, దండా చంద్రముఖి, మార్తి ప్రియాంకలకు హైదరాబాద్ టిసిఎస్ వైస్ ప్రెసిడెంట్ బ రీజనల్ హెడ్ శ్రీ వి.రాజన్న హైదరబాద్ టిసిఎస్ కార్యాలయంలో బంగారు పతకం, నగదు మరియు ధృవీకరణ పత్రాలను అందించి సత్కరించారు. అలాగే 2016-17 బ్యాచ్‌లో జెఎన్‌టియుకె యుసిఇకె పెట్రోలియం ఇంజనీరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన చోడవరపు వి.నాగ కళ్యాణిను ఉత్తమ విద్యార్థినిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. ఈ అవార్డును వి.రాజన్న చేతుల మీదుగా నాగ కళ్యాణి తరపున ఆమె తల్లిదండ్రులు



అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డులను అందుకున్న విద్యార్థులను ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎస్.చంద్రశేఖర్ తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.